క్లుప్తంగా

నేడు నూతన కోర్టు సముదాయ భవనం ప్రారంభం

చిత్తూరు అర్బన్: చిత్తూరులో నూతనంగా నిర్మించిన జిల్లా కోర్టు సముదాయ భవనాలను శనివారం ప్రారంభించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు జరిగే ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్టీ, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, హైకోర్టు, జిల్లా పోర్టుపోలియో న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందనరావు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

ఇంటివద్దే మెరుగైన వైద్యం



వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ అనూష

గుడిపాల: ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని బొమ్మసముద్రం డాక్టర్ అనూష అన్నారు. మండలంలోని రాసనపల్లెలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం ఇంటివద్ద మంచాన పడ్డ రోగుల వద్దకు వెళ్లి వారికి కావాల్సిన వైద్యసేవలను అందజేశారు. గర్భిణులు, బాలింతలకు వైద్యసేవలు అందించి పౌష్టికాహారం తీసుకోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది శిరిషా, ఉమామహేశ్వరి, సుప్రియలు పాల్గొన్నారు.

నేడు సంకటహర చతుర్థి

కాణిపాకం: కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో శుక్రవారం సంకటహర చతుర్థి గణపతి వ్రతం నిర్వహించనున్నట్లు ఈఓ వెంకటేశులు తెలిపారు. ఉదయం 10 నుంచి 11 గంటలకు వరకు, సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు వ్రతం జరుగుతుందన్నారు. అలాగే రాత్రి 7 గంటలకు స్వర్ణ రథోత్సవం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

పాలిసెట్‌కు సర్వం సిద్ధం

పలమనేరు: పలమనేరులో శనివారం నిర్వహించనున్న పాలిసెట్‌కు సర్వం సిద్ధం చేసినట్టు కో–ఆర్డినేటర్ డాక్టర్ మహమూద్ శుక్రవారం తెలిపారు. పట్టణంలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో 1463 మంది విద్యార్థులు హాజరుకానున్నట్టు తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ నిర్వహించే పరీక్షకు విద్యార్థులు ఆయా కేంద్రాలకు పది గంటలకల్లా చేరుకోవాలని తెలిపారు.



గుడిపాల: బండపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గుడిపాల: 189కొత్తపల్లెలో మహిళను ఓటడుగుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గుడిపాల: గొల్లమడుగులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జగన్‌కు పట్టం కట్టేందుకు జనం సిద్ధం

- గడప వద్దకే అందుతున్న సంక్షేమ పథకాలు
- టీడీపీ పాలనంతా దోచెయ్.. దాచెయ్
- జన్మభూమి కమిటీల పెత్తనంపై తీవ్ర వ్యతిరేకత
- ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి





చిత్తూరు: జానకారపల్లెలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి, మేయర్ అముద, పాల్గొన్న జానకారపల్లె వాసులు

చిత్తూరు కార్పొరేషన్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టేందుకు జనం సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి తెలిపారు. స్థానిక సంతపేట, జానకారపల్లె డివిజన్లలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలు చేసిన అరాచకాలు తలచుకుంటేనే ప్రజలు భయపడిపోతున్నారని చెప్పారు. అప్పట్లో చిత్తూరును ఎలా నిర్లక్ష్యం చేశారో ప్రజలు మరిచిపోలేదన్నారు. టీడీపీ నాయకులు సొంత వ్యాపారాల అభివృద్ధి తప్ప, ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఇప్పుడు కొత్తగా బెంగళూరు నాయకులను రంగలోకి దించి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఇలా నాన్‌లోకల్ నాయకులను నమ్మి మరోసారి మోసపోవద్దని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న మళ్లీ రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని చెప్పారు.

దళితులంటే చిన్నచూపు

చంద్రబాబుకు దళితులు, పేదలు అంటే చిన్నచూపని, ఎవరైనా దళితులుగా పుట్టాలని కోరుకుంటారా అని గతంలో ఆయన మాట్లాడిన మాటలను విజయానందరెడ్డి గుర్తు చేశారు. అదే విధంగా ఆయన సతీమణి భువనేశ్వరి పేదలను చులకనగా మాట్లాడారని చెప్పారు. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం పెడితే, దానిపైనా చంద్రబాబు బృందం రాద్ధాంతం చేసిందని వివరించారు. అమ్మఒడి ఇతర పథకాలు దండగ అంటూ విమర్శించారని పేర్కొన్నారు. ఎన్నికలొచ్చేసరికి, ఇప్పుడు అవే పథకాలను తామూ ఇస్తామని చెబుతూ ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ కొనసాగాలంటే, ప్రభుత్వ పథకాలు ప్రజల ఇంటి వద్దకు రావాలంటే అందరూ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ అముద, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సరళామేరి, నగర పార్టీ అధ్యక్షులు జ్ఞాన జగదీష్, కార్పొరేటర్లు, నాయకులు లక్ష్మణస్వామి, రేఖ, పూమణి, నారాయణ, రాజశేఖర్, అప్పాజీ, కన్నన్,దీపక్, కిషోర్, అన్బు, శేఖర్, డేవిడ్, ప్రేమ్, దాసు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేయండి

చిత్తూరు నగరంలోని పలు డివిజన్లలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేయాలని కరపత్రాలు అందించారు. దుకాణాలకు వెళ్లి జగనన్న పాలనలో జరిగిన మేలును తెలియజేశారు. లక్ష్మీనగర్‌కాలనీలో విజయానందరెడ్డి సతీమణి ఇందుమతి ప్రచారం చేశారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి తన భర్తను గెలిపించాలని కరపత్రాలు అందజేశారు. ఆమె వెంట కార్పొరేటర్ భాగ్యలక్ష్మి నాయకులు అంజలిరెడ్డి, ప్రతిమారెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక 5వ డివిజన్ సాంబయ్యకండ్రిగలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని పార్టీ మహిళా విభాగం కార్యదర్శి పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి, కార్పొరేటర్ హరిణిరెడ్డి ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు మురళీరెడ్డి తదితరులు పాల్గొన్నారు. 12వ డివిజన్ నరిగపల్లెలో కార్పొరేటర్ మధురెడ్డి, మిట్టూరులో కార్పొరేటర్ ఉన్ని, మార్కెట్‌వీధి నాయకులు సైఫ్, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జగన్‌మోహన్‌రెడ్డి

గుడిపాల: పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని జడ్పీ వైస్ చైర్మన్ రమ్య, సర్పంచులు మధుసూదన్ రాయల్, పెరిల్లా తెలిపారు. మండలంలోని 189కొత్తపల్లె, గొల్లమడుగు, కుప్పిగానిపల్లె పంచాయతీల్లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను గడపవద్దకే చేరుస్తున్నారని వివరించారు. మీ ఇంట్లో మేలు జరిగిఉంటేనే ఓటు వేయమని చెప్పే దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్క కుటుంబం ఆలోచించి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని వారు ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కారిమేఘన్, రాజా, సంపత్, రవీంద్రారెడ్డి, వరదరాజులురెడ్డి, చిట్టిబాబు, జానకిరామిరెడ్డి, ఉమాపతి, విజయకుమార్, మార్టిన్, భాగ్యరాజ్, సత్యకుమార్, పళణి, భాస్కర్, కాళియప్ప, దేవేంద్రన్‌తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.











చిత్తూరు: సాంబయ్యకండ్రిగలో గౌహతిసుబ్బారెడ్డి, హరిణిరెడ్డి ప్రచారం, మిట్టూరులో ఉన్ని ప్రచారం, నరిగపల్లెలో మధురెడ్డి ప్రచారం, మార్కెట్‌లో నాయకుల ప్రచారం, గుడిపాల: నంగమంగళంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఐదేళ్లలోనే గ్రామ స్వరాజ్యం ఆవిష్కారం

- సచివాలయాల ద్వారా ప్రజాపాలన
- ప్రస్తుత పాలనలో సంక్షేమం, అభివృద్ధి
- గడప గడప ద్వారా సమస్యల పరిష్కారం
- గత ప్రభుత్వ హయాంలో ప్రతి పనికీ జన్మభూమి కమిటీ పెత్తనం





కొంగారెడ్డిపల్లె సచివాలయంలో సేవలు అందిస్తున్న ఉద్యోగులు, సత్యనారాయణపురంలో సొంత భవనంలో సచివాలయం

చిత్తూరు కార్పొరేషన్: ధర్నాలు చేయలేదు... రాస్తారోకోలు నిర్వహించలేదు.. నిరసనలు తెలపలేదు.. అడగకుండానే అన్నీ వచ్చేశాయి.. ప్రతి పనికీ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరగకుండా అన్ని సేవలు అందించే సచివాలయం. ఒకటేమిటి.. అన్ని సమస్యలూ పరిష్కారమయ్యాయి. వివిధ సంక్షేమ పథకాల అమలుతో వ్యక్తిగతంగా ఉన్న ఆర్థిక ఇబ్బందులు కూడా తొలగిపోయాయి. ఇందుకోసం వీరు ఎవరికి వినతిపత్రాలు ఇవ్వలేదు. ముఖ్య నేతలతో సిఫార్సు చేయించలేదు. సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన అందించిన సుపరిపాలన ఇది. ఈ ఐదేళ్లలోనే గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఆవిష్కారమైంది.

సేవల హబ్‌గా సచివాలయాలు

ఆర్థిక ఇబ్బందులతో పేదలు తీవ్ర అవస్థలు ఎదుర్కొనేవారు. బడుగు, బలహీనవర్గాల నిట్టూర్పే తప్ప నిలబడి తలెత్తుకొని జీవించే పరిస్థితులు ఉండేవి కాదు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఊరికి ఎన్నో రకాల మేలు చేశారు. పలు రకాల సేవల హబ్‌గా సచివాలయాలు పనిచేస్తున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతూ గడపగడపకూ సంక్షేమ పథకాలు అందించారు. ప్రగతి పనులను పరుగులు పెట్టించి నగర రూపురేఖలను మార్చివేశారు. ప్రభుత్వ పథకాలు ఇంటి వద్దనే అందే ఏర్పాటు చేశారు.

అర్హులకు సంక్షేమం

గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు అరకొరగా ఉండేవి. జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసినవారికి మాత్రమే అందుతుండేవి. అవినీతి కూడా ఎక్కువగా ఉండేది. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఎలాంటి సిఫార్సులు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకే నేరుగా నగదు జమ అవుతోంది. ఠంఛన్‌గా ఒకటో తేదీన ఇంటి వద్దనే పింఛన్లు అందుతుండడంతో దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు విద్యార్థులు ఉన్నత చదువులకు దోహదపడుతున్నాయి. పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత పథకం ఆసరాగా నిలిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయల్లో ప్రభుత్వం నుంచి సాయం అందడంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి.

ప్రగతి పరుగులు

సచివాలయాల పరిధిలో పలు అభివృద్ధి పనులు చేశారు. సాధారణ పనులే కాకుండా గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మించారు. మొత్తం 130 పనులను రూ.17 కోట్లు ఖర్చు చేశారు.

సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల సేవల వివరాలు

- అడ్మిన్: సచివాలయంలోని ఉద్యోగులను సమన్వయపరుచుకొని పనులు చేయించడం. ప్రాపర్టీ టాక్స్ జనరేట్ చేసి ఇవ్వడం.
- ఎడ్యుకేషన్ సెక్రటరీ: అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, అన్ని పథకాల డేటా ఎంట్రీ
- వెల్ఫేర్ సెక్రటరీ: అన్ని సంక్షేమ పథకాలను నమోదు, పర్యవేక్షణ
- అమినిటీ సెక్రటరీ: హౌసింగ్, కొళాయి కనెక్షన్, వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజీ, శ్మశనవాటికలు
- టౌన్ ప్లానింగ్: ఇంటి స్థలాల పరంగా ప్లాన్ అప్రూవల్స్ ఇవ్వడం
- ఎంఎస్‌పీకే: భద్రత, అంగన్‌వాడీ సెంటర్ల పరిశీలన
- శానిటేషన్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, కాలువలు శుభ్రం చేయడం
- ఏఎన్‌ఎం: ఆరోగ్య శ్రీ సేవలు, వ్యాక్సినేషన్, స్త్రీ, శిశు సంక్షేమం
- ఎనర్జీ సెక్రటరీ (జేఎల్‌ఎం–2): విద్యుత్ సమస్యలను పరిష్కారించడం
- వీఆర్వో: కుల, ఆదాయ, నివాస, 1బీ, ఇంటిపట్టాలు మంజూరు

వలంటీర్లు

- ప్రజలు, అధికారులకు మధ్య వారధిగా ఉంటూ అన్ని రకాల సేవలు అందించడం.
- కరోనా, వరదలు, ప్రమాదాలు వంటి కష్టసమయంలోనూ చురుగ్గా స్థానికులకు సేవలందించడం
- ప్రతి నెలా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఇవ్వడం
- స్థానికంగా లేకపోతే ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందివ్వడం.
- సంక్షేమ పథకాలకు అర్హులందరితో దరఖాస్తు చేయించడం.

పథకం	లబ్ధిదారులు	అందిన లబ్ధి
వైఎస్సార్ చేయూత	22,453	రూ.41.87 కోట్లు
వైఎస్సార్ కాపునేస్తం	1070	రూ.1.54 కోట్లు
వైఎస్సార్ వాహనమిత్ర	3458	రూ.3.45 కోట్లు
జగనన్న చేదోడు	3158	రూ.2.49 కోట్లు
వైఎస్సార్ పింఛన్‌కానుక	35,714	రూ.108.13 కోట్లు
పాస్టర్లు	118	రూ.8.60 లక్షలు
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	2187	రూ.3.25 కోట్లు
జగనన్న అమ్మఒడి	22,101	రూ.30.93 కోట్లు
వైఎస్సార్ లా నేస్తం	16	రూ.80 వేలు
వైఎస్సార్ విద్యాదీవెన	3796	రూ.5.69 కోట్లు
వైఎస్సార్ వసతి దీవెన	3340	రూ.6.68 కోట్లు
వైఎస్సార్ నేతన్న నేస్తం	20	రూ.4.80 లక్షలు
వైఎస్సార్ బీమా	60	రూ.68 లక్షలు
జగనన్న తోడు	3,824	రూ.3.82 కోట్లు
వైఎస్సార్ కల్యాణమస్తు	76	రూ.76 లక్షలు

నగర సచివాలయాల సమాచారం

మొత్తం సచివాలయాలు:	51
అందులో సొంతభవనాలు:	19
ఉద్యోగులు:	442
వలంటీర్లు:	833
గడపగడప పనుల ఖర్చు:	రూ.17 కోట్లు
ఇచ్చిన ఇంటి పట్టాలు:	3,400
సంక్షేమానికి, అభివృద్ధికి పెట్టిన ఖర్చు:	రూ.202.20 కోట్లు



ఆస్పత్రిలో పింఛన్ ఇస్తున్న వలంటీర్



నగరంలో కరోనా సమయంలో బాధితులకు సాయం చేస్తున్న వలంటీర్లు

నాలుగు తరాలకు లబ్ధి



మా కుటుంబంలో నాలుగు తరాలకు ఈ ప్రభుత్వం ద్వారా సాయం అందింది. నాకు పింఛన్, భార్య సావిత్రికి జగనన్న తోడు, చేయూత, ఆసరా ఇచ్చారు. అబ్బాయి భాగ్యరాజ్‌కు అమ్మఒడి, రెండో అబ్బాయి రమేష్‌కు దివ్యాంగ పింఛన్, వారి అబ్బాయికి అమ్మఒడి, కోడలికి ఇంటి స్థలం ఇచ్చారు. మనవరాలు దీప కూతురు తేజస్వినికి అమ్మ ఒడి ఇస్తున్నారు.

– గోవిందరాజులు, రంగాచారివీధి

ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్



ఆరోగ్యం బాగాలేక ఆస్పత్రికి వెళితే వైద్యులు స్టంట్ వేసుకోవాలన్నారు ఆ సమయంలో ఏమి చేయాలో దిక్కు తోచలేదు. ఆరోగ్య శ్రీ ద్వారా తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేశారు. విశ్రాంతి సమయంలో ఆరోగ్య ఆసరా కింద భృతి ఇచ్చారు. వాహనమిత్ర, ఆసరా, జగనన్న విద్యాదీవెన కింద మా కుటుంబానికి రూ.3.46 లక్షలు లబ్ధి వచ్చింది.

– అజర్‌బేగ్, మార్కెట్‌వీధి

ఆదుకుంటున్నారు



ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి అన్ని రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నారు. పలు పథకాల ద్వారా పేదవారికి సంక్షేమం అందిస్తూ వారిని ఆదుకుంటున్నారు. వైఎస్సార్ చేయూత, కోవిడ్ సాయం, ఆసరా, అమ్మఒడి, పింఛన్‌కానుక, సున్నావడ్డీ కింద ఇప్పటి వరకు రూ.2.21 లక్షలు లబ్ధి చేకూరింది. గతంలో ఇలాంటి సాయం ఎవరూ చేయలేదు.

– శివగామి, గాయత్రీనగర్

చేయూతనిస్తున్నారు



మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. చేయూత ద్వారానే రూ.75 వేలు వచ్చింది. దీంతో పాటు ఆరోగ్య శ్రీ, వసతిదీవెన, సున్నావడ్డీ, కోవిడ్ సాయం, ఆసరా, విద్యాదీవెన, వాహనమిత్ర, జగనన్న తోడు అన్నీ కలిపి రూ.2.30 లక్షలు ఇచ్చారు. ఒక కుటుంబానికి ఇంత మొత్తంలో సాయం చేయడం గొప్పవిషయం.

– శశికళ, శ్రీలంకకాలనీ



వీరభద్రకాలనీ వద్ద వరదల సమయంలో వలంటీర్ల సాయం



గంగనపల్లెలో విద్యుత్ పనులు చేస్తున్న జేఎల్‌ఎం-2

సాక్షి స్పెల్ బీ పోటీల్లో జ్యోతిషా ప్రతిభ



జ్యోతిషా ను అభినందిస్తున్న సీఆర్.మహేష్‌రెడ్డి

చిత్తూరు కలెక్టరేట్: జిల్లా కేంద్రంలోని సంసిద్ క్యాంఫోర్డ్ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని జ్యోతిషా రాష్ట్ర స్థాయి స్పెల్ బీ పోటీల్లో ప్రతిభ చాటింది. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొంగారెడ్డిపల్లిలో ఉన్న ఆ పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ సీఆర్.మహేష్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లో సాక్షి నిర్వహించిన ఇంగ్లీష్ సాక్షి స్పెల్ బీ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం, రూ.3 వేలు నగదు బహుమతి పొందడం గర్వకారణమన్నారు. 2012–13వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు 10 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్పెల్ బీ పోటీల్లో ప్రతిభ చాటారని తెలిపారు. అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ భారతి, టీచర్లు పాల్గొన్నారు.

మే డేను జయప్రదం చేయండి

చిత్తూరు కార్పొరేషన్: కార్మికులు బుధవారం జరుపుకోనున్న 138వ మేడేను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజన్ కోరారు. చిత్తూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో జెండా ఆవిష్కరణ చేసి, సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కోదండయ్య, ప్రేమ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.